384) ధన్న్యాసి

ప॥ నీ వెంత నే నెంత నేడు నాయగ్గలి కెంత। దేవ నీదాసుల జూచితేనే నిన్ను గనుట॥

చ॥ వొక్కొక్క రోమకూపాన నొగి బ్రహ్మాండకోట్లు। ఉక్కుమీరి ధరించుక ఉన్నవాడవట।
నిక్కి ననీరూప మెంతో నిన్ను గనుగొను టెట్టు। అక్కజపువేదముల కగోచరుడవు॥

చ॥ యెన్నో శిరసులట యెన్నో పాదములట। యెన్నలేనిచేతులట యిట్టినీమూర్తి।
కన్నుల జూచుట యెట్టు కడగురు తందు కేది। అన్నిటా మునీంద్రులకు నచింత్యుడవు॥

చ॥ కోటిసూర్యులొక్కమాటే కూడ నుదయించినట్టు। గాటపునీతిరుమేనికాంతులట।
మేటివి శ్రీవేంకటేశ మిమ్ము ద్రిష్టించుట యెట్లు। పోటిదేవతలకెల్లా బొడవైనవాడవు॥